

'ఈ ఆర్టిస్టుగాడిపని పట్టించాలి. వీడి బండారం బయటపెట్టాలి' అని అన్నాడు ప్రసాద్ కసిగా. కాని ఎలా?...




"మాధవపురం ఇంకోపావుగంటలో చేరు కుంటాం, లే!" ప్రసాద్ అప్పటికే సిద్ధమయిపక్క చుట్టేసుకుంటూ నన్ను లేపాడు ఆ కంపార్ట్‌మెంట్‌లో మే మిద్దరమే ఉన్నాం నేను లేవకుండాపడుకునే కిటికీలోంచి బయటికి చూస్తూ ఉండిపోయాను

మాధవపురం నాకేం కొత్తకాదు చిన్నవూరేఅయినా సిమెంటు, చక్కెర 'టెక్స్టయిల్స్'—ఈ మూడు ఫాక్టరీలూ ఉండటంచేత వ్యాపారానికిమంచి కేంద్రంగా ఉండేది ఈ ఫాక్టరీలు మూడిట్లోనూ పెద్దవాటా మాధవపురం మాజీ జమీందారు రంగారావుగారిదేననివిన్నాను ఈయనతో నాకంత పరిచయంలేదుకాని పనిమీద తరచూ ఆయన వూరు వెళ్ళవలసివచ్చేది

"లేవోయ్! ఇంకా పడుకోవేమిటి?' అని ప్రసాద్‌మళ్ళీ నన్ను హెచ్చరించాడు బద్ధకంగా లేచికూర్చుని ఆవలించాను

"సూర్యారావుని స్టేషన్‌కి రమ్మన్నాను వెధవవస్తాడో రాడో !" అన్నాడు ప్రసాద్ నేను సమాధానమివ్వకుండా నుంచుని నా సామానుసర్దటం మొదలుపెట్టాను సూర్యారావు రంగారావుగారికి కొంచెం దూరంబంధువు ఇప్పుడతనికోసమే ప్రసాద్ మాధవపురం వెళ్తున్నాడు.







ప్రసాద్ ఒక పెద్ద ఫుట్‌బాల్ 'టీమ్'కి మేనేజర్—ఒకప్పుడు తను కూడా ప్రఖ్యాతి పొందిన ఆటగాడేకాని కాలువిరిగి రిటైరైన తర్వాత టీమ్ మేనేజర్‌గా 'కోచ్'గా మళ్ళీ కొంచెం ప్రఖ్యాతి గణించాడు ప్రసాద్ వాళ్ళ టీమ్ దేశంలో పెద్ద టీమ్‌లలో ఒకటి ప్రతి సంవత్సరం అఖిల భారత దేశపు పోటీలలో ఫైనల్స్ వరకైనా వస్తూ ఉండేది ఇది చాలామట్టుకు ప్రసాద్ ప్రభావం వల్లనేనని విన్నాను సూర్యారావు ఈ టీమ్‌లో పెద్ద ఆటగాళ్ళలో ఒకడు త్వరలో పెద్ద పోటీలు రాబోతున్నాయి కనుక 'ప్రాక్టీస్'కు రమ్మని ప్రసాద్ ఉత్తరం రాసినా, టెలిగ్రాం ఇచ్చినా బదులులేకపోవడంతో ప్రసాద్ తనే మాధవపురం ప్రయాణమయ్యాడు

"వాడు రాకపోయినా పర్వాలేదులే రంగారావు గారు స్టేషన్‌కి కారు పంపిస్తారు" ప్రసాద్ రంగారావుగారికి చిన్నప్పటినుంచీ స్నేహితుడు ఎప్పుడు

(45-వ పేజీ చూడండి)

# మున్నా గోల్‌కీపర్

మాధవపురం వెళ్ళినా ఆయన ఇంట్లోనే దిగేవాడు. ఈసారి నన్ను కూడా తనతోరమ్మని బలవంతం చేశాడు ఇష్టంలేకపోయినా ఒప్పుకున్నాను తెలిసినవాళ్ళ నొకసారి చూసిరావచ్చుగదా అని

రైలుబండి వేగం తగ్గింది రెండు మూడు సార్లు కూత వేసింది దూరంగా మాధవపురం ఫాక్టరీ గొట్టాలు కనిపించాయి

"అసలు ఏడికేంవచ్చిందో తెలియటంలేదు రంగారావుకి రాస్తే అతనూ చెప్పిచూశాట్ట ఏం లాభం ? సుభద్ర ద్వారా కూడా చెప్పిచూశానని రాశాడు వెళ్ళింతర్వాత చితక్కొడ్తాను !" ప్రసాద్ నాకీ సంగతి ఎన్నిసార్లు చెప్పాడో లెక్కలేదు

"బాబూ విసిగించిచంపక ఎన్నిసార్లు చెప్తావ్ ?" అని ఆపేశాను సుభద్ర రంగారావుగారి తమ్ముడి కూతురు తండ్రి చిన్నప్పుడే కారు ప్రమాదంలో చనిపోయాడు అప్పటినుంచీ రంగారావుగారివద్దనే పెరిగింది ప్రస్తుతం యం. ఏ చదువుతున్నదని విన్నాను ఈమెకీ సూర్యారావుతో పెళ్ళి కుదురుతుందనీ, సూర్యారావుకీ మంచి ఆస్తి ఉంది కాబట్టే రంగారావుగారి అభ్యంతరం ఏమాత్రం ఉండదనీ కూడా విన్నాను

బండి స్టేషన్‌లోకి వచ్చి ఆగింది సూర్యారావు రాలేదు కాని, రంగారావుగారి మనిషి కారుతో వచ్చాడు అతను చెప్పాడు రంగారావుగారు వూళ్ళోలేరనీ, ఇంట్లో అతిథులెవరో దిగారనీ సూర్యారావు అక్కడే ఉన్నాడనీ ప్రసాద్ ఇది విని మళ్ళీ వణికాడు "చూశావా ? ఈ వూళ్ళోనే ఉండి రాలేదు రాస్కెల్ . . " అని ప్రారంభించాడు

నేను మళ్ళీ అతని సణుగుడిని ఆపేశాను "చెప్పావుకదుటోయ్ ! వాకర్థమయింది ఇక అవు నీసి రామిరెడ్డిగారు వూళ్ళో ఉన్నారేమో కనుక్కో" అన్నాను

"ఉన్నారయ్యా !" అని రంగారావుగారి మనిషి వెంటనే చెప్పాడు

"ఓ వెంకటరత్నంగారి కుక్క సంగతేనా ?" అని ప్రసాద్ అడిగాడు. వెంకటరత్నంగారు మా స్నేహితులలో మరొకడు మాధవపురం వెడుతున్నామని తెలిసి మాకొక పనిపెట్టాడు అక్కడ రామిరెడ్డిగారి దగ్గర మంచి జాతి కుక్క ఒకటుంటే దానిని తిరిగి వచ్చేప్పుడు మాతో తీసుకురమ్మన్నాడు చిన్నపిల్ల కాబట్టి ఏమాత్రం ఇబ్బంది ఉండదని సరేనని ఒప్పుకున్నాం సంభాషణ మార్చటానికి సందు చిక్కిందని నేను "అదే ! రామిరెడ్డి కుక్కను డెలివరీ తీసుకోమని ఒకటే రాస్తున్నాట్ట అదెటువంటిదో ? మన్నందర్నీ కరిచి పారేస్తుందేమో" అన్నాను కాని లాభంలేకపోయింది ప్రసాద్ విచారంగా రోడ్డువైపు చూస్తూ వూరుకున్నాడు

రంగారావుగారి ఇంటిచుట్టూ ఎత్తుగోడ కట్టారు కాని అది అందరూ అన్నట్టు నిజంగా 'కోట' కాదు లోపల ఆయన స్వయంగా నివసించే 'భవంతి'కాక మరికొన్ని చిన్న ఇళ్ళున్నాయి తోట చాలా పెద్దది చక్కగా కూడా ఉంది మాకోసం ఏర్పాటు చేసిన ఒక 'గెస్ట్ హవుస్' ముందు కారాగింది ఇది రంగారావుగారి భవంతికి

# నిరీక్షణ

(17-వ పేజీ తరువాయి)

వంద గజాలదూరంలో ఉంటుంది అప్పటికే మధ్యాహ్నం రెండు దాటింది సూర్యారావు ఇంట్లోలేడని తెలిసింది. అందుచేత కొంతసేపు పడుకుని విశ్రాంతి తీసుకుంటే బావుంటుందని ప్రసాద్‌కి నన్ను చెప్పాను ఇంట్లో తక్కినవారంతా కూడా నిద్రపోతున్నారు కనుక ప్రసాద్ కూడా తేలికగానే ఒప్పుకున్నాడు. మా భోజనం రైలులోనే కానిచ్చాం

* * *

సరిగ్గా అయిదు గంటల పది నిముషాలకు ఇద్దరం 'భవంతి'లోకి వెళ్ళాం సుభద్రా, సూర్యారావులిద్దరూ తోటలో ఉన్నారని తెలిసి మేమూ తోటలోకి నడిచాం అప్పటికి ఎండ బాగా తగ్గిపోయింది తోటమాలీలు చెట్లకు నీళ్ళు పడుతున్నారు చల్లగావుంది సుభద్ర ఎవరితోనో తోటలో మాట్లాడుతున్నదని ఒక తోటమాలి చెప్పాడు కొన్ని పొదల అవతల మాటలు వినిపించాయి "సుభద్ర గొంతుకలా వుంది రా పోదాం !" అని

---

ఒకడు:-చూడడానికి నువ్వు గాడిద మల్లే వున్నా నీది మానవ హృదయమేరా!

ఇకొంకడు:-అదేరా--నీకూ, నాకూ వున్న భేదం.

పి. సుధాకర్ (విశాఖపట్నం)

---

ప్రసాద్ అటు వెళ్ళాడు ఆ పొదలు కొంచెం ఎత్తుగా పెరిగిఉండటంచేత మనుష్యులు కనిపించటంలేదు

గుబురుగా పెరిగిన పొదలను ఒక పొంకైన చుట్టూ గోడలాగ ఏర్పడేట్లు కత్తిరించినట్లున్నారు ఈ 'గోడ'కి వారగా రెండు మూడు సిమెంటు బెంచీలు కనిపించాయి కాని అక్కడ మాట్లాడుతున్నవారిద్దరూ మంచునే ఉన్నారు సన్నగా, గిరజాల జుట్టుతో తెల్లటి పైజామా పైన వదులైన జుబ్బా వేసుకున్న పాతికేళ్ళ యువకుడు తనముందు "ఈజెల్"మీదఉన్న చిత్రం వైపు వయ్యారంగా చేతులు వూపుతూ ఏదో చెపుతున్నాడు. కళ్ళు సగం మూసుకుని మాట్లాడటంవల్ల అలా అనిపించిందేమోకాని చాలా తన్మయంలో ఉన్నట్లున్నాడు కుడిచేతిలో కుంచె చిత్రకారుడని తెలుపుతోంది అతని మాటలు శ్రద్ధగా వింటున్న అమ్మాయి సుభద్ర అని గ్రహించాను సుమారు ఇరవై సంవత్సరా లుండవచ్చు అందగత్తెననిపించింది. మమ్మల్ని చూడగానే "ఏం ప్రసాద్‌గారూ ! చాలా రోజులైంది చూసి మధ్యాహ్నం వచ్చారుటగా ?" అని చిరునవ్వుతో పలకరించింది. తనమాటకి అర్థమేమిటోనని అలా ఉండవచ్చు చిత్రకారుడు కొద్దిగా ముఖం చిట్లించాడు తల వెనక్కిపెట్టి మావైపు చిరాకుగా చూశాడు ప్రసాద్ ఏదో అనబోతూఉండగా సుభద్ర "ఈయనే మదన్‌మోహన్‌గారు. ప్రఖ్యాత చిత్రకారులు వారు నిన్ననే పూర్తిచేసిన "నిరీక్షణ' అనే చిత్రం గురించి చెపుతున్నారు వీరే ప్రసాద్‌గారని పెదనాన్నగారి స్నేహితులు. పెద్ద ఫుట్‌బాల్ ప్లేయర్ ! . . " అని నావైపు ప్రశ్నార్థకంగా చూసింది ఫుట్‌బాల్‌ప్లేయర్ అన్నప్పుడు మదన్‌మోహన్ ముఖ కవళిక కొద్దిగా మారడం గమనించాను ఇంతలో ప్రసాద్ "ఇతను నా ఫ్రెండ్ వెంకట కృష్ణారావు ప్లాసరన్నడు మీ పెదనాన్నకి కూడా తెలుసు" అని నన్ను పరిచయం చేశాడు సుభద్ర మర్యాదగా మళ్ళీ చిరునవ్వు నవ్వి నమస్కరించింది మదన్‌మోహన్ ఒకసారి కనుబొమలు పైకెత్తి వూరుకున్నాడు ప్రసాద్ ఇవేమీ పట్టించుకున్నట్లు లేదు ఇటూ అటూ చూస్తూ, "ఆ ! ఆ . . అవునుగాని సూర్యారావేడీ ?" అని అడిగాడు

"ఏమో తెలీదు !" సుభద్ర సమాధానం ముక్తసరిగా ఉంది

"ఇందాకట్నుంచి వెతుకుతున్నా ! అయిపేలేడే . " అన్నాడు ప్రసాద్ ఏదో దిగులు పెట్టుకున్నవాడిలాగ

"తోటలోనే ఇందాక చూశానే "సుభద్ర అయిష్టంగానే సమాధానమిచ్చిందనిపించింది "ఇక్కడ్నుంచి పది నిముషాలలో తిరిగివస్తానని వెళ్ళి ఇంకా రాలేదు తోట వెనకవైపునేమైనా ,"

"అంతవరకూ ఇక్కడేఉంటా అయితే అసలు వీడి వ్యవహారం ఏమిటి ? ఉత్తరానికి కాకపోతే టెలిగ్రాంకన్నా జవాబివ్వడేం ?" అని అడుగుతూ ప్రసాద్ సిగరెట్ వెలిగించి ఒక సిమెంటు బెంచి మీద చేరగిలబడ్డాడు

"ఏమో !" అని సుభద్ర మదన్‌మోహన్ వైపు ముఖం తిప్పేసుకుంది "మదన్‌మోహన్ గారూ ! మీరిందాక 'నిరీక్షణ' గురించి చెప్తున్నారు . . "

మదన్‌మోహన్ చిరునవ్వుతో తన కళ్ళను పూర్తిగా తెరవకుండానే చిత్రంవైపు తిరిగాడు. ప్రసాద్ ఇదంతా ఏమిటన్నట్లు నోరు తెరిచి చూడటం ఒక కంట గమనించాను నేనూ చిత్రం కేసి చూశాను నా కీ విషయాలేమీ తెలియవు ఆ చిత్రంలో ముఖ్యంగా నేను చూడగలిగింది, కళ్ళు పెద్దవిచేసి ఏడుపు మొహం పెట్టిన అమ్మాయి. ఒక చెయ్యి నోటివద్ద మరొక చెయ్యి నిటారుగా పక్కన ఉంచుకుని చూస్తోంది అన్నివైపులా కావలసినన్ని చెట్లూ, కొండలూ, ఏరూ వగైరా లున్నాయి మదన్‌మోహన్ చిత్రం గురించి చెప్పటం ప్రారంభించాడు ఒక్కొక్క వాక్యం పూర్తిచేసేముందు చేతులు టపటపలాడించి, కళ్ళు మూసుకునినాడు. 'చిత్రకళ' నేర్చుకుంటే వచ్చేది కాదన్నాడు కొందరికి అదంతటదే అబ్బుతుందన్నాడు మరికొందరికి 'కళ' అనే మాట అర్థమే తెలియదని తేల్చాడు వారు కేవలం 'దేహ వ్యాయామం'లోనే మునిగిపోతారనే విషయం వివరిస్తూ


## ఉచితము



మాబాల్ కళాతైలం నం. 555 క్రమంతప్ప కుండ వాడితే మీతల వెంట్రుకలు నల్లబడి దట్టంగా పెరుగును బట్టతలరానీయక మీ వెంట్రుకలను అందంగాను, నల్లగాను పెంచును అది మెదడు నకు, కండ్లకు చల్లదనం కలిగించును వెల రు 2–50, పోస్టేజి రు 1-50 3 బుడ్లు పూర్తి కోర్సు రు 7 లు ఈ నూనెను వ్యాప్తిపరచేందుకు అందం, మన్నిక గల ఒక బొమ్మగడియారం, ఒక రోల్డుగోల్డు ఉంగరం ఒకసీసాతోను, 3 సీసాలతో 4 వాచీలు, 4 ఉంగరములున్నూ ఉచితంగా ఇస్తాం. మీ అడ్రసు ఇంగ్లీషులో విడిఅక్షరములలో వ్రాయండి

**SANYASI PHARMACY (A P W)**
Faridabad (Near Delhi)






## పెప్స్
## గొంతు మరియు
## గుండె బిళ్లలను

మీరు సేవించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును

ఒక పెప్స్‌ను చప్పరించి, అందలి గుణకరమైన ఆవిరులను ఆస్వాదించండి. అవి పొడిబారిన గొంతు, గొంతునొప్పి, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబు కలిగించే క్రిములను చంపును. పెప్స్ తక్షణమే సుఖము, శీఘ్ర నివారణము కలిగించును.



పెప్స్—పిల్లలకు కూడా ఉపయోగకరం.
పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును
రొమ్ము పడిశెములు,
గొంతు నొప్పి,
పడిశెము, అధిక
కఫము జలుబులు,
దగ్గులను
త్వరితంగా నివారించును

మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
ఏ & జె ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
PY.34 TEL

సోల్ ఏజంట్లు . దాదా & కంపెనీ,
86, సైనప్ప నాయక వీధి, మద్రాసు-1.


# నిరీక్షణ

ఉండగా ప్రసాద్‌వైపు తిరిగి చూశాను సిగరెట్ పొగ దట్టంగా వదులుతూ కళ్ళు మూసుకుని వింటున్నట్లు కనిపించాడు సుభద్ర చేతులు కట్టుకుని శ్రద్ధగా వింటోంది

“ కేవలం కాళ్ళూ చేతుల వాడించే వారు ఎంత ప్రసిద్ధి అయినా ” అని మదన్‌మోహన్ అంటున్నాడో లేదో పెద్ద వస్తు ఒకటి వచ్చి అతని తలమీద పడింది “అబ్ !” అని అరిచి కిందపడిపోయాడు పడటంలో చిత్రం మీదపడ్డాడు అది కాస్తా ఫౌంటెన్ చుట్టూ ఉన్న నీళ్ళకుండిలో పడిపోయింది మేమంతా మొదట ఈ దృశ్యాన్ని చూస్తూ నుంచుని ఉండిపోయాము ముందు కోలుకొని నేనే మదన్‌మోహన్‌ను లేపడానికి సహాయం చేయబోయాను అతను నన్ను విదిలించుకుని రెండు చేతులతో తల పట్టుకుని లేచి నుంచున్నాడు

“అయ్యో ! దెబ్బ తగిలిందా ?” సుభద్ర కూడా అప్పటికి తేరుకుని అడిగింది నేను అతని తలపైన వచ్చి పడినదేమిటా అని చుట్టూ చూశాను సిమెంటు బెంచి దగ్గిర ఫుట్‌బాల్ కనిపించింది ప్రసాద్ గబగబా దానిని ఎత్తి ఆశ్చర్యంగా పరీక్షించడం మొదలుపెట్టాడు నేను నీళ్ళలో సగం సగం తేలుతున్న చిత్రపటాన్ని బయటికి తీయటానికి ఉపక్రమించాను

“అహ్హహ్హ ! హ్హ !!” అనే పెద్ద నవ్వు వినపడింది ఎవరా అనుకుంటే మదన్‌మోహన్‌వైపు వెయ్యిజాపుతూ ఒక పదినిమిదేళ్ళ కుర్రాడు విరగబడి నవ్వుతున్నాడు మదన్‌మోహన్ తల చేతులతో మరికొంచెం గట్టిగా నొక్కుకుని కళ్ళు మూసుకొనడం నాకు కొంచెం నవ్వు పుట్టించిన మాట నిజం కష్టంమీద ఆపుకున్నాను సుభద్ర చరచర ఆ కుర్రాడి దగ్గిరకెళ్ళి “ఏమిటా నవ్వు” అని గదమాయించింది అతను తకేమని నవ్వడం ఆపి “ఏం లేదు !” అన్నాడు సుభద్ర ఏమనాలో తోచక ఊరుకుంది

ఇంతలో “నా ఫుట్‌బాల్ ! ఏది ?” అంటూ ఒకతను అక్కడికి వచ్చాడు ఇతనే సూర్యారావయి ఉంటాడని ఊహించాను పాతిక సంవత్సరాలుండవచ్చు ఆరడుగులపైన, కండరాలు తిరిగి ఉన్నాడు పొట్టిలాగుతో ఒక బనియన్ మాత్రం వేసుకుని ఉన్నాడు సుభద్రకి అతన్ని చూడగానే కోపం ఆగినట్లులేదు “ఫుట్‌బాల్ తన్నిందెవరు?” అని తీవ్రంగా అడిగింది

సూర్యారావు దానికి జవాబివ్వకుండా ప్రసాద్ వైపు చూసి “అరె ! ప్రసాద్ ఎప్పుడొచ్చావ్ ?” అని ఆశ్చర్యం ప్రకటించాడు కాని ఆశ్చర్యం కృత్రిమంగా తోచింది నాకు వస్తున్నావని తెలిస్తే స్టేషన్‌కి వచ్చేవాడ్ని !” అని ఒకక్షణమాగి అన్నాడు

“రాకపోడం మంచిదయింది వచ్చుంటే స్టేషన్‌లోనే కాళ్లిరగ్గొట్టుండేవాణ్ని ! ఇప్పుడైనా ఫుట్‌బాల్ అనేది ఒకటుందని జ్ఞాపకం ఉన్నట్లుంది కనుకనే బ్రతికిపోయావ్ !” అని ప్రసాద్ చేతిలోని ఫుట్‌బాల్ సూర్యారావుమీద విసిరాడు

సూర్యారావు దాన్ని పట్టుకుని “నీ దగ్గరేఉంచు !” అంటూ తిరిగి బలంగా విసిరాడు కాని ఎందుచేతనో ప్రసాద్‌మీదకు కాక నేరుగా వెళ్ళి మదన్‌మోహన్ పొట్టలో తగిలింది ఈసారి అతను అరవలేదు మూలిగి, పొట్టని తడుముకుంటూ ఫౌంటెన్ కుండి అంచుమీద కూర్చున్నాడు బాధగా ముందుకు వంగి మళ్ళీ మూలిగాడు సూర్యారావు “అరెరే ఎంతపని జరిగిందంటూ” అతనిదగ్గర కెళ్ళాడు మదన్‌మోహన్ అతనివైపొకసారి కొరకొర చూసి తిరిగి ముందుకు వంగాడు సూర్యారావు అతని జబ్బ పట్టుకుని సానుభూతితో ఏదో అడగబోయాడు మదన్‌మోహన్ అతని పట్టు విడిపించుకోబోయి, తికమకపడి వెనక్కి ఒరిగి గభాలున నీళ్ళలో మునిగిపోయాడు మళ్ళీ చిన్నపిల్లవాడి నవ్వుతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది

రెండు మూడు నిముషాల తర్వాత తడిసి నీళ్ళు కారుతూ మదన్‌మోహన్, అతని కిరువైపులా సుభద్రా, సూర్యారావురావు ఇద్దరూ కలిసి ఇంటివైపు నడిచి వెళ్ళిపోయారు సూర్యారావు ఏదో చెప్తున్నా మిగిలిన వారిద్దరూ మౌనంగా నడిచి వెళ్ళారు

చిన్నపిల్లవాడు ఫౌంటెన్‌కుండిలో తేలుతున్న ‘నిరీక్షణ’ పైకి తీశాడు భద్రంగా తడిపోయేట్లు విదిలించి ప్రసాద్ కిచ్చాడు ప్రసాద్ దానిని విసిరి అవతల పారవేయబోతే నేనే వారించి బెంచిమీద ఆరబెట్టాను

“ఏరా అప్పారావ్, ఏమిటిదంతా ?” అని ప్రసాద్ ఆపిల్లవాడి నడిగాడు అప్పారావంటే రంగారావుగారి కొడుకని ప్రసాద్ ఒకసారి నాతో చెప్పాడు అప్పారావు విరగబడి నవ్వి, “మదన్‌మోహన్‌గార్నిచూస్తే నవ్వొచ్చింది” అన్నాడు

* * *

రాత్రి భోజనం తర్వాతగాని సూర్యారావుతో మాట్లాడే అవకాశం కలుగలేదు మేం ముగ్గురం మా ‘వసతి’ వరాండాలో కూర్చునుండగా ప్రసాద్ సూర్యారావుని నిలదీసి అన్ని విషయాలూ తెలుసుకున్నాడు మదన్‌మోహన్ రంగారావుగారి బాల్యస్నేహితులలో ఒకరి కొడుకు కొంచెంగా పేరు పొందిన చిత్రకారుడు అతని బొమ్మలు కొన్ని కేలండర్ల ద్వారా కూడా ప్రఖ్యాతమయ్యాయి రంగారావుగారి ఆహ్వానంపైనే వచ్చి నెల రోజులుగా అక్కడ ఉంటున్నాడు వచ్చిన వారంలోనే సుభద్ర ‘చిత్రకళ’ పైన ఆసక్తి చూపించటం ప్రారంభించింది. ఇది సూర్యారావుకి నచ్చలేదు సుభద్రను మందలించబోయాడు దాని ఫలితంగా ఆమెకు కోపం వచ్చి మదన్‌మోహన్‌పైన అభిమానం ప్రదర్శించటం ప్రారంభించింది అంతవరకూ సూర్యారావు ఆట గురించి చెవి కోసుకుని వినేది కాస్తా ‘లలితకళల అవశ్యకత’పై ఉపన్యాసా లివ్వటమేకాక, జీవితం నిండుగా ఉండాలంటే చిత్రాలు వేయలేనివారు కనీసం చూసైనా సంతోషించాలనటం మొదలుపెట్టింది బండగా శరీరం పెంచినదానివల్ల లాభం లేదని చెప్పింది

దీనికంతా కారణం మదన్‌మోహనేనని సూర్యారావు గ్రహించగలిగాడు గ్రహించిన తర్వాత సుభద్రతో అంటే “ఈర్ష్య” కూడనిదని హితవు

బోధించింది మూర్త్యారావుకి అన్నిటిమీదా శ్రద్ధ తగ్గి చివరకు ప్రసాద్ కెరిగ్రాంలు కూడా 'లెక్క చెయ్యటం మానేశాడు జీవితమే దుర్భరమయిపోయిందని నాతో అన్నాడు ఆ సాయంత్రం మదన్‌మోహన్ తలమీద ఫుట్‌బాల్ పొరపాటు నుండి విసిరింది తనేనని ఒప్పుకున్నాడు కాని సుభద్ర దురభిప్రాయం అధికమయింది బాగా కోపం తెచ్చుకున్నది మదన్‌మోహన్ నీళ్ళలో పడటంవల్ల—అనే తోశానని ప్రసాద్ మళ్ళీ ఒప్పుకున్నాడు—జలుబుచేసి జ్వరం రాగలదని భయపడుతున్నాడని చెప్పింది మోటుమనుష్యు లీ విషయాలు తెలుసుకోలేకపోవటంలో ఆశ్చర్యం లేదని వ్యంగ్యంగా కూడా అన్నదిట ఇదంతాచూస్తే సుభద్రతో తన కసలు పెళ్ళి జరగదేమోననే అనుమానంగా ఉందన్నాడు మూర్త్యారావు

"పెద్ద చిక్కే వచ్చిందే !" అన్నాడు ప్రసాద్

"అవును సుభద్ర వాడివలలో పడేట్లుంది" అన్నాడు మూర్త్యారావు

"అదికాదోయ్ నీ పెళ్ళి సంగతికాదు ! నీ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ సంగతేమిటాఅని ఆలోచిస్తున్నా • " ప్రసాద్ విచారంగా అన్నాడు

ప్రసాద్ వైఖరి మూర్త్యారావుకి నచ్చకపోవచ్చునని నేను కల్పించుకున్నాను "రంగారావుగారేమంటారో ?" అన్నాను

"అబ్బే, అదేం లాభంలేదు రంగారావుగారి కత నంటే ఇష్టం అదీకాక వాడు చాలా డబ్బున్నవాడు " మూర్త్యారావు చాలా నిరుత్సాహపడిపోయాడు

"ఇలా ప్రేమ సమస్యలతో చంపితే నీకు ఫుట్‌బాల్ 'కోచింగ్' ఎలా ఇస్తాన్రా ?" అని విసుగ్గా అడిగాడు ప్రసాద్

"మూర్త్యారావు తన్నెదుర్కున్న విషమ సమస్య పరిష్కారంకోసం బాధపడుతూ ఉంటే ఈ ఫుట్‌బాల్ గొడవేమిటి ప్రసాద్ !" అని నేను మందలించాను

ముగ్గురం ఎంత ప్రయత్నించినా మూర్త్యారావుకి వచ్చిన ఈ చిక్కు విడదీయలేకపోయాం

మర్నాడు పొద్దున మూర్త్యారావు బాగా దిగాలుపడిపోయి చెప్పాడు సుభద్ర తనతో మాట్లాడమే మానేసిందని ప్రసాద్ తను సుభద్రనే కలుసుకుని పరిస్థితి వివరంగా చెప్పివేస్తే తీరిపోతుందన్నాడు నాకంత నమ్మకం కుదరలేదు, అసలే మూర్త్యారావంటే కోపంగా ఉన్నప్పుడు సత్యమే అయిస్తుందా అని అనుమానం కలిగింది కాని ప్రసాద్ వినలేదు మూర్త్యారావుని పంపేసి సుభద్ర మదన్ మోహన్‌తో వరాండాలో మాట్లాడుతోందంటే అక్కడికి వెళ్ళాం మదన్‌మోహన్ ఒక స్వెటర్ తొడుక్కుని కుర్చీలో కూర్చుని ఏదో చెప్తున్నాడు అతనిముందు ఎన్నో చిత్రపటాలు నేలమీద పరిచిఉన్నాయి సుభద్ర అతని మాటలు వింటూ అప్పుడప్పుడు ఆ పటాలవైపు చూస్తోంది, చిత్రకళమీద మరొక ఉపన్యాసం జరుగుతోందని గ్రహించాను మేము రావటం చూసి మదన్‌మోహన్ జేబురుమాల బయటికి తీసి ముక్కుచీదాడు

"పాపం బాగా జలుబు చేసింది ప్రసాద్‌గారూ! అన్నది సుభద్ర ఆమె మాటలలో కావలసినంత సానుభూతి ప్రతిధ్వనించింది.

"అయ్యో పాపం ! అలాగా . . . అది సరే గాని సుభద్రా ! నీతో ఒక విషయం చెప్పాలి ఓసారి ఇటోస్తావా ?" అని ప్రసాద్ ఆమెను పక్కనేఉన్న హాలులోకి తీసుకు వెళ్ళాడు నేను మదన్‌మోహన్ అక్కడ మిగిలిపోయాం

"జలదోషం తీవ్రంగా ఉన్నదండీ ?" అని నే నడిగాను

"ఊ !" అని మూలిగి మదన్‌మోహన్ ముఖం అటు తిప్పేసుకున్నాడు అయినా నిరుత్సాహపడక "మందు పుచ్చుకోండి లేకపోతే జ్వరంలోకి దింపగలదు" అని సంభాషణ కొనసాగించాను అతను మళ్ళీ మూలిగితే, నాతో మాట్లాడటానికి ఇష్టపడటంలేదేమో ననుకున్నాను

కొంతసేపటికి ప్రసాద్, సుభద్ర లిద్దరూ తిరిగి వచ్చేశారు ప్రసాద్ ముఖం తేలవేసికొని ఉన్నాడు సుభద్ర కోపంగా కనిపించింది

"ఇందాకేదో చెప్తూంటే మధ్యలోవెళ్ళిపోయా, క్షమించండి !" అన్నది సుభద్ర మదన్‌మోహన్‌తో అతను వెంటనే ప్రారంభించాడు "అన్ని కళలలోనూ చిత్రకళ పవిత్రమైనది కేవలం భౌతికంగానేకాక " ప్రసాద్ సంజ్ఞ చేయటంతో ఇద్దరం అక్కడ్నుంచి విశ్రమించాం 'ఏమైంద'ని అడిగాను

"నువ్వన్నంత పనీ జరిగింది ! మూర్త్యారావు సంగతి తనతో ప్రస్తావించవద్దంది నిన్న జరిగిన దానికి మూర్త్యారావుమీద కోపం తెచ్చుకోటం అనవసరమేమో నన్నాను 'పాపం అతని స్వభావమే అంత' అతన్నని లాభంలేదంది "

"కనకపు సింహాసనమున పద్యం ఒకటి చదవలేదన్నమాట" అన్నాను

"ఏమిటి ?" అని ప్రసాద్ అడిగాడు

"ఏంలేదు ఏదో గుర్తుకివస్తే "

"ఇదేదో మన ప్రాణంమీదకే వచ్చేట్లుంది పోనీ మూర్త్యారావుకి చెప్పి చూస్తా ! సుభద్ర కాకపోతే వేరే అమ్మాయే దొరకదా వాడికి ?" అన్నాడు ప్రసాద్ విచారంగా

నేను మాట మార్చడానికని "సరేలే కాని వెంకటరత్నంగారి కుక్క సంగతేం చేశావ్ ? అది కాక నే నిక్కడింకా ఎన్ని రోజులుండగలను ? రేపు రామిరెడ్డిగారిదగ్గర్నుంచి దాన్ని తీసుకుని మెయిలుకెళ్ళిపోతా నీ అవస్థ నువ్వు పడు" అన్నాను

"పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో నీ కర్థమైనట్టులేదు మూర్త్యారావుకి నే నిచ్చిన తర్ఫీదంతా ఏమిగాను ? —అదిగో వాడే వస్తున్నాడు "

నిజంగానే మాకొక వంద గజాల దూరంలో మూర్త్యారావూ, రంగారావుగారబ్బాయి అప్పారావూ కనిపించారు "రేయ్ ! మూర్త్యారావ్ !" అని ప్రసాద్ అరిచాడు కాని వాళ్ళిద్దరూ ఎందుకో అమాంతంగా తోటలోకి త్వరత్వరగా నడుచుకుంటూ వెళ్ళి మాయమైపోయారు ప్రసాద్ వాళ్ళు వెళ్ళినవైపొకసారి ఉరిమిచూసి కోపంగా తన కాలి కెదురుగాఉన్న రాయి నొక తన్ను తన్నాడు.

"అదికాదు వెంకట కృష్ణారావు ! మనమిలా చేతులు కట్టుక్కూర్చుంటే లాభంలేదు ఏదైనా ఉపాయం పన్నాలి ఈ "ఆర్టిస్టుగాడి పని పట్టించాలి వీడి బండారం బయట పెట్టాలి వాడిటువంటిదద్దమ్మో నిరూపించాలి "

"ఎలా ?" ప్రసాద్ మాట కడ్డమొస్తూ అడిగాను

"ఎలాగా ? ఆ ఎలాగో అలా ! మనం తలచుకుంటే ఇదో లెక్కకాదు వందొమ్మిదొందల నలభై ఆరులో మా వాడొకడు ఆడనని అలిగి కూర్చుంటే గొడుగుపెట్టి నెత్తిమీది కొట్టాం గొడుగు విరిగినా వాడికి బుద్ధొచ్చింది ఇంకోసారి "

ఇంకోసారి ఏం జరిగిందో తెలుసుకునే అవకాశం లేకపోయింది మా వెనుక పెద్ద టపాకాయ పేలిన శబ్దం వినిపించింది వెంటనే వచ్చినవైపు పరిగెత్తాను సుభద్ర మదన్‌మోహన్‌లు ఇంతకు ముందు కలుసుకున్న వరండాలో పై స్థాయిలోనున్న గొంతుకలు వినిపించాయి

అక్కడ దృశ్యంచూసి ఆగిపోయాం మదన్‌మోహన్ ఒళ్ళు దులుపుకుంటున్నాడు సుభద్ర అప్పారావు రెక్క పుచ్చుకుని కొట్టబోతోంది. మూర్త్యారావు అతన్ని విడిపించడానికి ప్రయత్నిస్తున్నాడు

"ఏం జరిగింది ?" అని ప్రసాద్ ఆత్రంగా అడిగాడు అప్పారావేదో చెప్పబోతే సుభద్ర "ఛీ నోరు మూసుకో సిగ్గు లేకుండా" అని గదమాయించింది

మూర్త్యారావు "పాపం వాడేంచేస్తాడు టపాకాయ వెలిగించటంలో తెలీక చేతిలోనే పేల్తుందని చప్పున విసిరేస్తే అదొచ్చి ఇక్కడ పడింది పాపం ఆర్టిస్టుగారు దడుసుకున్నారా ? సుభద్ర ఇదేం తెలుసుకోకుండా బయట మంచున్నవాడ్ని ఇక్కడికి లాక్కొచ్చింది" అని తాపీగా చెప్పాడు

"నా కన్నీ తెలుసు పాపం మదన్‌మోహన్‌గారు కుర్చీలోంచి క్రిందపడిపోయారు నేనే అదిరిపోయా" అన్నది సుభద్ర కోపంగా మదన్‌మోహన్ మా అందరివంకా గంభీరంగా చూసి విశ్రమించాడు సుభద్ర ఏదో చెప్తుంటే కూడా వినిపించుకోలేదు అప్పారావీ అదను చిక్కించుకుని పారిపోయాడు మదన్‌మోహన్‌వెంట సుభద్రా

---

టీచరు:-ఓ రే రా ము ఈ వాక్యము హిందీలోనికి మార్చి చెప్పరా!

రాము:-ఏమిటి సార్!

టీచరు:-తాజమహాల్ పాల రాతితో కట్టబడింది

రాము:-తాజ్‌మహాల్ దూద్ కా పత్థర్ సే బనా హువా హై!

వి పాండురంగయ్య (నల్లగొండ)

---

## నిరీక్షణ

అతని వెంట సూర్యారావు అదృశ్యమయ్యాడు.

* * *

ఆ సాయంత్రం వెంకటరత్నంగారి కుక్కని తీసుకురావటానికి రామిరెడ్డి ఇంటికి వెళ్ళాం. ఆయన నల్లగా ఉన్న చిన్న కుక్కపిల్ల నొకదానిని చూపి వెంకటరత్నంగారి కివ్వబోయేది అదే నన్నాడు. అది మమ్మల్ని చూడగానే ఒకసారి 'గుర్ర్' మన్నది. తర్వాత ఆయన కొప్పడేవరకూ మొరగటం మానలేదు.

"మొరిగే కుక్క మాత్రమే కాదు కరవటం కూడా అలవాటుంది" అన్నారు రామిరెడ్డిగారు చిరునవ్వుతో.

"ఇంత చిన్న కుక్కా!" ప్రసాద్ ఆశ్చర్యపడ్డాడు.

"ఊరికే చెప్పాను. కొందరికి కుక్కలంటే భయం. మీకు లేదనుకో—ఏమండీ వెంకటకృష్ణారావుగారూ?"

"అదేంలేదు, రేపు నేనే తీసికెళ్తున్నా" అన్నాను.

"రేపే? రెండు మూడు రోజులుండరా? మూడు రోజులవరకూ దాన్ని పంపటానికి వీల్లేదని డాక్టరన్నాడే. ఇంజెక్షన్లేవో ఇస్తున్నాడు."

"అయితే ప్రసాద్ తీసుకొస్తాడు. నేను రేపే పోతా" అన్నాను నేను.

"చూద్దాంలేవోయి. అవతల చస్తూంటే ఇదేదో పెద్ద సమస్యలాగ చెప్తావు" అని ప్రసాద్ విసుక్కున్నాడు.

"పోనీ అంతదాకా మీ హోటల్లోకి తీసుకుపొండి. అలవాటైనా అవుతుంది. డాక్టర్ని అక్కడికే వచ్చి ఇంజక్షనివ్వమంటాను."

రామిరెడ్డిగారి సూచన ఆమోదించాం. కుక్కపిల్లకి బెల్ట్ తగిలించి ఎందుకైనా మంచిదని మూతికి చిక్కంవేసి మా వెంట తీసికెళ్ళాం. అల్లరి చేస్తే కొప్పడి కోర్లో ఒక మూల కూర్చోపెట్టాం.

అప్పారావు కుక్కపిల్లని చూచి చాలా సంబరపడ్డాడు. ఆ రెండు మూడు రోజులూ తన దగ్గరే ఉంచుకోనిమ్మని కోరాడు. మేమూ అడ్డు చెప్పలేదు.

మదన్‌మోహన్ తన గదిలోనే విశ్రాంతి తీసుకుంటున్నాడేమో మా కంట బడలేదు. సూర్యారావు బాగా దిగాలుపడిపోయాడు. ప్రసాద్ మళ్ళీ ఏదో చెప్పబోతే ముఖం చిట్లించుకుని అక్కడనించి వెళ్ళిపోయాడు. సుభద్ర ఆ వూళ్ళోనే తెలిసినవాళ్ళింటికి వెళ్ళి రాత్రి భోజనమయిన తర్వాత గాని రాదని అప్పారావు చెప్పాడు.

నాకా రాత్రి అర్జంటుగా వూరికి రావలసిందని టెలిఫోను వచ్చింది. అధైర్యపడొద్దని ప్రసాద్‌ని మందలించి వచ్చేప్పుడు వెంకటరత్నంగారికుక్కని తీసుకురావలసిందని కూడా చెప్పి తెల్లవారి బండిలో మావూరు వెళ్ళిపోయాను. అక్కడనించి అత్యవసరంగా ఢిల్లీ వెళ్ళవలసి వచ్చింది.

* * *

ప్రసాద్ అంతకుముందే రెండు మూడు సార్లువచ్చి వెళ్ళాడనీ, తను కూడా [illegible]సరంగా మద్రాసు వెళ్ళవలసి వచ్చిందని చెప్పిన, తిరిగి వచ్చింతర్వాత తెలుసుకున్నాను. వెంకటరత్నంగారింటికి టెలిఫోను చేశాను. తన కసలు కుక్క అందనే లేదని ఆయన చెప్పాడు. ప్రసాద్ తన కసలు కనిపించనే లేదన్నాడు. ఆశ్చర్యం వేసింది. ప్రసాద్‌కి ఉత్తరంరాసి కనుక్కుందామా అనుకున్నాను. వారం రోజుల్లో వస్తాడుకదా అని వూరుకున్నాను.

ఒకరోజు ప్రసాద్ దగ్గిరనుంచి పెద్ద ఉత్తరం వచ్చింది. అత్రంగా చింపి చూశాను.

డియర్ వెంకటకృష్ణారావు,

అసలు ఉత్తరాలే రాయని నేను ఇంత పెద్ద ఉత్తరం ఎలా రాయగలిగానో అనుకుంటూ ఉండి ఉంటావు. నే నిక్కడనుంచి మరో నెలరోజులదాకా రాకపోవచ్చు. అంతవరకూ ఆగలేక రాసేస్తున్నా!

నువ్వు పొద్దున్నే ఆరు గంటలకే వెళ్ళిపోయావు. ఎనిమిదింటికి రంగారావు బావగారు శ్రీధరరావుగారు అనుకోకుండా వచ్చారు. ఆయన నీకు తెలిసుండదు. ఆరడగుల పైచిలుకు, రెండువందల పౌన్ల బరువున్నా చాలా నెమ్మది మనిషి. కవులూ, కళాకారులూ, అందులో చిత్రకారులూ అంటే వల్లమాలిన అభిమానం. మదనమోహన్ చిత్రాలన్నీ చూడాలన్నాడు. సాయంత్రం ఆయనకోసం

---

పంతులుగారు.—ఏం వోయ్ శర్మా! నీ పెళ్ళికి మీ ఆఫీసులో ఏమిచ్చారు?

శర్మ—వారం రోజుల సెలవు.

పోలు లక్ష్మారెడ్డి (పెడన)

---

అని పెద్ద హోలులో మదన్‌మోహన్ చిత్ర ప్రదర్శనం ఏర్పాటు చేశాడు. హోలు చుట్టూ వాటిని అమర్చాడు. సూర్యారావు రోజంతా కనిపించలేదు. అప్పారావుకి కుక్కపిల్లతో సరిపోయింది. సుభద్ర శ్రీధరరావుగారు వీరిద్దరే ప్రేక్షకులు. నాకు మనస్సు సరిగాలేక బయటికి వచ్చేశాను. వరండాలో కొంచెం సేపు నుంచొని విసుగేసి తోటలోకి వెళ్ళాను. మనం మొదట చూసిన ఫౌంటెన్ దగ్గిర సూర్యారావు కనిపించాడు.

నన్ను చూడగానే ఇక తనని విసిగించి లాభం లేదన్నాడు. సుభద్ర సుఖమే తన ఆశయం కాబట్టి ఆమెకోసం తను త్యాగం చేయటానికి నిశ్చయించానని తెలియజేశాడు. నేను చెప్పేది వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు. నేను కూడా విసిగిపోయి బెంచీమీద కూర్చున్నాను.

"ప్రసాద్‌గారూ!" అన్న అరుపు విని ఉలిక్కిపడి చూశాను. అప్పారావు రొప్పుకుంటూ వచ్చి 'టైగరిటొచ్చిందండీ' మీరు చూశారా?" అనడిగాడు.

"టైగరా?" అన్నాను.

"అరే! టైగర్ టైగర్" అంటూ కేకలు వేసుకుంటూ వాడు వెళ్ళిపోయాడు. అసలే బుర్ర వేడెక్కిఉన్న నాకు టైగర్‌కోసం వెతికితే సూర్యారావు వ్యవహారం మర్చిపోవచ్చునని "నే కూడా వస్తానాగ"మన్నాను. ఇద్దరం వెతకటం ప్రారంభించాం. ఒక తోటమాలి కుక్కపిల్ల రాజాగారి భవంతిపైపు పరుగెత్తటం చూశానన్నాడు. అటు నడిచి వెళ్ళాం. భవంతి సమీపిస్తూ ఉండగా లోపలనుంచి కుక్క మొరగటం వినిపించింది. అప్పారావొక్కగంతేసి ముందుకు పరుగెత్తాడు. అదే సమయంలో సూర్యారావు కూడా అటొస్తున్నాడు. కుక్క మొరగటం విని ఒకసారి తలెత్తి దాచేశాడు. ఇంతలో అరుస్తున్న స్త్రీకంఠం కూడా వినిపించింది. అంతే వాడులోపలికి దౌడు తీశాడు. వాడివెంట నేనూ వెళ్ళా.

అందరికన్నా ముందు సూర్యారావు హోలులో ప్రవేశించాడు. లోపల దృశ్యం నాకాశ్చర్యం కలిగించింది. హోలు మధ్య కుక్కపిల్ల—టైగర్ కూర్చుని మొరుగుతోంది. ఒక కుర్చీమీదికి ఎక్కి శ్రీధరరావు 'ఉస్ ఉస్' అంటున్నాడు. సుభద్ర ఒక పెద్ద బల్లమీద నుంచునిఉంది. మదనమోహన్ అదే బల్లమీద ఆమె వెనుక నక్కి భయంగా టైగర్‌వైపే చూస్తున్నాడు.

సూర్యారావు "టైగర్" అని అమాంతంగా గర్జించాడు. అప్పారావు కూడా "నోనో" టైగర్ అన్నాడు. అది పాపం మొరగటం ఆపి వీరివైపు తిరిగి తోకాడించుకుంటూ వచ్చేసింది. సర్వారాయుడు దాన్ని ఎత్తుకున్నాడు.

నేను శ్రీధరరావుగారు కుర్చీ దిగటానికి సాయపడ్డాను. సూర్యారావు సుభద్రను బల్లమీదనుంచి దింపటం గమనించాను. మదనమోహన్ తర్వాత దిగాడు.

"నాకు కుక్కలంటే భయం! చిన్నప్పుడు నన్నొకటి కరచింది" అన్నారు శ్రీధరరావుగారు ముఖంమీది చెమట తుడుచుకుంటూ.

"అబ్బే దానిదేముందిలెండి" నేనన్నాను.

అది నన్ను కరవబోతే చప్పున బల్లమీది కెక్కి నుంచున్నాను" సుభద్ర మదనమోహన్ వైపు చూస్తూ అన్నది.

అతను "నాకూ భయంవేసింది. ఏంచేయాలో తెలీక మీరు బల్లమీదికెక్కడంచూసి నేను అనుసరించాను" అన్నాడు. సన్నగా చిరునవ్వు విసిరాడు. కాని గొంతుకలోని భయం దాచుకోలేకపోయాడు.

"అవును గమనించాను" అన్నది సుభద్ర. "పెద్ద ప్రమాదం తప్పించుకున్నా"

శ్రీధర్‌రావుగారూ నేనూ కలిసి బయటికెళ్ళాం. గంట సేపటి తర్వాత సూర్యారావు నా దగ్గరికి వచ్చాడు. తన సమస్య పరిష్కారం అయిపోయిందన్నాడు. సుభద్రకు మదనమోహన్ భీరుత్వం కనువిప్పయిందిట. సూర్యారావు టైగర్‌ని అంత ధైర్యంగా, సాహసంగా ఎదుర్కొనటం ఆమెను కదిల్చివేసిందిట. ఎప్పుడు కావలిస్తే అప్పుడు వచ్చి ప్రాక్టీసు ప్రారంభిస్తానన్నాడు. కాని కుక్కపిల్లని తన కిప్పించాలని షరతు పెట్టాడు.

మదనమోహన్ ఆ సాయంత్రం బండికి వాళ్ళ వూరికెళ్ళిపోయాడు. కుక్కపిల్ల విషయమై వెంకటరత్నంగారికి నచ్చచెప్పగోరుతాను"

ప్రసాద్ ★